# నీది కానిది

నాదెళ్ల అనూరాధ

**(గత సంచిక తరువాయి)**

అన్నయ్య పెళ్లయ్యాక వదిన, అన్నయ్యని క్రమంగా తమ సంస్కారానికి మాత్రం పరిమితం చేస్తూ, తల్లిని, తోబుట్టువుల్ని దూరంగా ఉంచుతూ వచ్చినా, అమ్మ ఏ నాడూ కోడల్ని తప్పు పట్టలేదు. పెళ్లైన ఆడపిల్ల, తన సంసారం పట్ల ఆమాత్రం స్వార్థంగా ఉండటం సహజమే అని సరిపెట్టుకునేది.

నేను మాత్రం అమ్మలా ఆలోచించలేకపోయేదాన్ని. "అన్నయ్యని మనకి దూరం చేస్తోంది" అంటే.

"తప్పు, అలా మాట్లాడకూడదు. రేపు పెళ్ళయ్యాక, సంసారబాధ్యతలు మీద పడ్డాక, నువ్వూ అలానే తయారవుతారు" అని నవ్వేసింది. అమ్మ ఎంత నిండైన మనిషి! ఇన్నేళ్లుగా అమ్మని, చెల్లెళ్లని తన లోకంగా భావించే అన్నయ్య మారిపోయాడని విస్తుబోవడం మినహా ఏమీ చెయ్యలేకపోయాను. కన్పించని దూరాలు.

ముందు అపర్ణ పెళ్లి చేసేద్దామని అంటే అమ్మ గొడవ పెట్టింది, నా పెళ్లి ముందుగా అవ్వాలని.

అపర్ణ అందమైనది. డిగ్రీ పూర్తి అవుతూనే చక్కని సంబంధం వచ్చింది. నాకు నచ్చిన వ్యక్తిని త్వరలో నేనూ చూసుకుంటానని అమ్మకి భరోసా ఇచ్చాకే అమ్మ, అపర్ణ పెళ్లికి ఒప్పుకుంది.

** ** **

గుమ్మంలో అడుగు పెడుతూనే అపర్ణ గొంతు వినిపించింది. ఏవో సంసారం గొడవలు ఎప్పుడూ ఏకరువు పెడుతూనే ఉంటుంది. నన్ను చూస్తూనే అమ్మ పకోడీల పళ్లెం తెచ్చింది.

"పకోడీలు నేనే చేశానక్కా" అంటూ అపర్ణ పక్కన చేరింది. "బావగారీ మధ్య రాలేదంటోంది అపర్ణ, నువ్వైనా వెళ్లి రావొచ్చుగా అక్కా. అమ్మ తెగ వర్రీ అవుతోంది" డైరెక్ట్‌గానే విషయంలోకి వచ్చింది.

"ఇప్పుడు శెలవు కుదరదు అపర్ణా."

"కుదరక పోవడం ఏమిటి? పండుగ శెలవులొకటో, రెండో వస్తాయి నువ్వో నాల్గు రోజులు పెట్టుకు వెళ్లరాదూ."



మౌనంగా ఉన్న నన్ను అపనమ్మకంగా చూసింది. దాని మనసులో ఏదో సంశయం ఉంది. ఈ క్షణాన కాకపోయినా, రేపైనా అడక్కుండా వెళ్లదు. అడగనీ. నా మనసు మొద్దు బారిపోయింది.

ఈ సొసైటీ తరతరాలుగా కాపాడి అందిస్తూ వస్తున్న ఎన్నో ఆచారవ్యవహారాలు, ఎన్నెన్నో మార్పులకి గురి అవుతూనే ఉన్నాయి, కాలానుగుణంగా.

కాకపోతే మనిషి స్వార్థం మాత్రం హద్దులు తెలియనట్లు పెరుగుతోంది. అదే బహుశా మానవత్వాన్ని నామరూపాల్లేకుండా చేస్తోంది. కాలం మారడం ఏమిటి? మనుష్యులు మారుతున్నారు. వాళ్లు అన్వయించుకుని గౌరవించే విలువల్లోనే మార్పులొస్తున్నాయి. తనది కాని దాని కోసం ఆశపడటం, చేజిక్కించుకుందుకు ఆరాటపడటం... ఎందుకిలా తయారవుతున్నారు?!

అపర్ణ ఏదోచెబుతోంది. "అక్కా! నువ్వేదో ఆలోచనల్లో ఉన్నావ్. నే చెప్పేది వింటల్లేదు."

"లేదు అపూ, వింటున్నాను చెప్పు" ముఖాన చిర్నవ్వుతో దాన్ని వినే ప్రయత్నం చేస్తున్నాను.

"అక్కా! రవీంద్ర జీతం ఇప్పుడిప్పుడు అస్సలు సరిపోవడం లేదు. పిల్లలు యెదుగుతున్నారు. పెద్దవాడు ఇంకో ఆరు నెలల్లో ఎమ్‌సెట్‌కి వెళ్తున్నాడు. ఇంట్లో కంప్యూటరు అవసరం, కొనమంటాడు. వాడి ఫ్రెండ్స్ అందరి ఇళ్లల్లో ఉన్నాయి. చిన్నవాడు కంప్యూటర్ గేమ్స్ ఆడుతూ వాడి ఫ్రెండింట్లో గడిపేస్తుంటాడు. కంప్యూటరు కొనమంటే నీ మరిది వినరు. 'డబ్బు లేదు' అంటారు, ఏం కొనమన్నా. పోనీ ఆయన తమ్ముణ్ణి అడగమంటే అడగరు. 'అవసరమైతే చూద్దాం' అంటారు."

"మీ మరిదిని అడగడం ఏమిటి?"

"వాళ్లకెటూ పిల్లల్లేరక్కా. చూస్తున్నావుగా, పెళ్లై 15 సంవత్సరాలైంది. ఇద్దరూ గవర్నమెంటు ఉద్యోగాలు చేస్తున్నారు. మా పిల్లలే కదా ఎటొచ్చీ వంశోద్ధారకులు! వాళ్ల కోసం అడిగితే తప్పేంటి?

మా అత్తగారు 'జాగ్రత్తగా ఖర్చు పెట్టుకోవాలి. సంసారాన్ని గుట్టుగా నడుపుకోవాలి' అంటూ రోజూ నీతిబోధ చేస్తుంది. ఒక చీర కొనుక్కున్నా, ఒక పిసరు బంగారం కొనుక్కున్నా చూళ్లేదు. అందే మనిషో?"

అపర్ణ మాటలు వింటుంటే, అదెంత మూర్ఖంగా మాట్లాడుతోందో అర్థం అవుతోంది. అపర్ణ భర్త పెద్ద ఉద్యోగి.

అపర్ణ దుబారా ఖర్చు, దుడుకుతనం నాకు తెలియనివి కావు.

అమ్మ నాకేసి సాభిప్రాయంగా చూస్తోంది. ఆవిడ వంతు ఆవిడ చెప్పే ఉందన్నమాట. నేను అపర్ణ మనసుకు పట్టేలా చెప్పాలి. నా ప్రయత్నం నేను చెయ్యాల్సిందే.

"అపూ.. మీ అత్తగారు చెప్పింది అక్షరాలా నిజం. మీ ఆయన మంచి ఉద్యోగంలో ఉన్నాడు. నువ్వు అనవసరం ఖర్చులు తగ్గించుకోవాలి. అంతే కాని ఎవరో ఇవ్వాలి, ఇవ్వడం వాళ్ల బాధ్యత అనడం అర్థంలేని వాదం."

"ఏంటక్కా, అమ్మ, నువ్వు కూడా మా అత్తగార్నే సపోర్ట్ చేస్తున్నారు. నేను అనవసరం ఖర్చులు ఏం పెడుతున్నాను? అయినా మా తోటికోడలు వాళ్ల తమ్ముడి కూతుర్ని చదివిస్తోంది తెల్సా, మా పిల్లవాడికి మాత్రం హక్కు లేదా?" రోషంగా అడిగింది.

"అపూ! ఎందుకే అంత రోషం? మనకున్నదాన్లో, సర్దుకోవడంలో ఒత విజ్ఞత, హుందాతనం ఉన్నాయి. ఎదుటి వ్యక్తినుండి ఆశించడం మంచి లక్షణం కాదే. పోనీ, నువ్వు ఆలోచించు.

అమ్మ మనల్ని ఎంత జాగ్రత్తగా పెంచుకొచ్చింది! నాన్నగారు మనకి మిగిల్చిన దాంట్లోనే మనల్ని పెద్దవాళ్లని చేసింది. చదివించింది. పెదనాన్నగారు, పెద్దమామయ్య సాయం చెయ్యబోయినా వద్దని చెప్పింది. అదంతా జ్ఞాపకం చెయ్యాలా నేను?"

అక్క మాటల్లో ఆర్ద్రత. అనునయం. సంస్కారం అపర్ణకి అర్థం అవుతున్నాయి. కాని అపర్ణ మనస్తత్వం అవన్నీ జీర్ణించుకుందుకు సిద్ధంగా లేదు. అక్క చెప్పినవన్నీ నిజాలే. కాదనలేనివే. కాని...

"అపూ! జీవితం అన్నాక ఏదో ఒక సమస్య ఎదురవుతూనే ఉంటుంది. నిజమైన సమస్యలతో సతమతమయ్యే వాళ్లు కొందరుంటే, ఇలా చేజేతులా సమస్యల్ని తెచ్చుకోవడం ఎంత వరకు తెలివైన పని? చెప్పు."

నా మనసులో గడ్డ కట్టిన దుఃఖాన్ని బయటకు రానీకుండా అపర్ణని అనునయించే ప్రయత్నం చేస్తున్నాను. తను ఎప్పటిలాగా కాక కాస్త సహనంగా వింటూండటంతో నాకు బోల్డు సంతోషం కలిగింది.

** ** **

భోజనాలు ముగించి పక్కల మీద చేరేక, ప్రియ, పిన్ని ఒడిలో చేరింది గారంగా. అపర్ణ ప్రియని బాగా చేరదీస్తుంది.

అమ్మ నడుము చేరవేసి కబుర్లు వింటోంది.

"అమ్మమ్మా! నీ పిల్లలు ముగ్గుర్లో ఎవరు బుద్ధిమంతులు?" కొంటెగా ప్రియ అడిగిన ప్రశ్నకి అమ్మ లేచి కూర్చుంది.

"నా పిల్లలు ముగ్గురూ బుద్ధిమంతులే. ఇప్పటిలాగా అన్నింటికీ వితండవాదాలూ, అర్థం పర్థం లేని మారాములూ లేవు. మీ అమ్మ అయితే మరీను. దాని హక్కుగా పొందవలసిన చోట కూడా నోరు విప్పి అడిగేది కాదు. చెల్లెలంటే ప్రాణంగా ఉండేది. దాన్ని కాస్త గారం చేసి పాడు చేసింది కూడాను."

"నేనూ మంచి అమ్మాయినే అమ్మా!" ఉడుక్కుంటూ తనను తాను సపోర్ట్ చేసుకుంది అపర్ణ.

"మా బంగారు చెల్లి!" అపూ చేతిని ఆప్యాయంగా చేతిలోకి తీసుకున్నాను. ఎందుకో కళ్లల్లో సన్నని నీటి తెర అడ్డం పడింది.

కబుర్లు సాగుతూనే ఉన్నాయి. అందరూ నెమ్మదిగా నిద్రలోకి జారారు.

నిద్ర రాక మిగిలిపోయాను. మనసంతా బరువు, బరువుగా. అమ్మ ఏమంది? నేను నా హక్కుల్ని కూడా నోరు విప్పి అడగలేనని కదూ? అవునేమో. ఎందుకీ దుఃఖం నాకు? దుఃఖం కూడా కాదేమో. ఒక వేదన.

జీవితాన్ని కేవలం పాజిటివ్ యాటిట్యూడ్‌తో చూడాలని నమ్మేను... ఎందుకిలా?


** ** **

"అక్కా! ఈ రోజు శెలవే కదూ. పద. వాక్‌కి వెళ్దాం" అంటూ ప్రొద్దున్నే అపర్ణ నడక మొదలెట్టింది.

ఇంకా పూర్తిగా తెలవారలేదు. బందరు రోడ్డు పొడవునా వాకర్స్ ఎదురవుతూనే ఉన్నారు.

"అక్కా! నువ్వేం అనుకోనంటే ఒకవిషయం అడగనా?" ఉపోద్ఘాతంగా అంది.

తల తిప్పి అపర్ణ ముఖంలోకి చూశాను.



ఒక క్షణం సంశయంగా ఆగింది. "అక్కా! రవీంద్ర ఆ మధ్య కలకత్తా వెళ్లారు ఆఫీసు పని మీద. అక్కడ బావగారు కన్పించారని చెప్పారు..."

"ఊఁ ఆగావేం?"

"బావగారితో ఎవరో మరొకామె ఉన్నదట. వాళ్లిద్దరూ స్నేహితుల్లా కాక సన్నిహితుల్లా తోచారట ఈయన కంటికి..." క్షణం ఆగింది నా రియాక్షన్ కోసం.

"చెప్పు అపూ, వింటున్నాను."

నా గొంతులో ఏ అలజడీ లేకపోవడంతో విస్మయంగా నిలబడిపోయింది.

"అపూ, నాకంతా తెల్సు. నీతో చెప్పే సందర్భం నాకు తోచలేదు. చెప్పి నిన్ను అనవసరంగా కంగారు పెట్టడమే అని ఊర్కున్నాను."

"నీకు తెల్సీ ఎలా ఊర్కున్నావక్కా?"

క్లుప్తంగా శంకర్ ఉత్తరం గురించి చెప్పాను. ఆమె అతనితో కల్సి జీవించాలనుకుంటోందని చెప్పాను.

"ఆ తర్వాత శంకర్ తల్లిదండ్రులు ఒకసారి వచ్చి వెళ్లమనడంతో ప్రియని తీస్కుని పల్లె కూడా వెళ్లొచ్చాను. వాళ్లిద్దరూ ఆరోగ్యంగా తిరుగుతున్నారు. ఆప్యాయంగానే ఆహ్వానించారు.

శంకర్ వాళ్లకేం చెప్పాడో నాకైతే తెలియదు. వాళ్లకున్న ఒకే ఒక్క సంతానం శంకర్. సావకాశంగా కూర్చుని ఒక్కటే విషయం వాళ్లు చెప్పారు—'అర్చనా! శంకరానికి ఇటు పక్క ట్రాన్స్‌ఫర్ వచ్చే అవకాశం లేదంటున్నాడు. నువ్వు, ప్రియ ఎన్నాళ్లిలా గడిపెయ్యడం? నువ్వూ కలకత్తా వెళ్లిపో.'

వాళ్లకి ఏం తెల్సు, ఎంత వరకు తెల్సు? నేను ప్రశ్నించలేదు. అపూ! వాళ్లనా వయస్సులో ఎందుకు నొప్పించడం?!

"ఒక్కగానొక్క సంతానం అన్న మమకారం వాళ్లని బలహీనుల్ని చేస్తూందేమో! ప్రయాణమై వస్తూంటే మాత్రం అత్తయ్య దగ్గరకు తీసుకుని, 'అర్చనా! నాకంతా తెలుసమ్మా. అంతా నా ప్రారబ్ధం!' అంటూ కన్నీరెట్టుకుంది.

"నేను నోరు విప్పితే నన్ను నేను నిగ్రహించుకోలేను. అందుకే మౌనంగానే ఆవిణ్ణి ఓదార్చి వచ్చాను. కావాలని, మనసా, వాచా కోరి కట్టుకున్న వ్యక్తే పరాయిదాన్ని చేస్తే వీళ్లకి నేనేమవుతాను? వీళ్ల కెందు కింకా నా మీద అభిమానం?"

"అక్కా! కథల్లోలా, సినిమాల్లోలా కబుర్లు చెప్పకు. నువ్వేదో పెద్ద త్యాగం చేస్తున్నావనుకుంటున్నావా? వెళ్లి ఆవిడెవరో కనుక్కుని నిలదీయలేవూ?" అపర్ణ ముఖం కందిపోయింది.

"ష్!" అంటూ రోడ్డు మీద ఉన్నామన్నట్లు హెచ్చరించి, అపర్ణ చేయి పుచ్చుకుని స్టేడియంలో ఓ మూల కూర్చోబెట్టి నేనూ కూర్చున్నాను.

"అపూ! ఏం చెయ్యమంటావు? అసహాయతతోనో, పిరికితనంతోనో ఇలా ఉండిపోయాననుకుంటున్నావు కదూ? శంకర్ ఏం చెప్పాడో తెల్సా—ఆమె చేదు అనుభవాలు మాత్రమే చూసిందట జీవితంలో. కనీసం ఇకనైన జీవితానికో భద్రత కోరుకుంటోందట.

"ఇన్నేళ్లుగా నామనసులో ఒక సింహాసనం మీద కూర్చున్న వ్యక్తి. నా మనిషి అనుకున్న వ్యక్తి అతను. కాని అతనికామె పట్ల అంత సానుభూతి, ఆమె కోర్కె పట్ల అంత కన్సర్న్ ఉన్నప్పుడు, నేను ఎవరి మీద పోట్లాడను? ఎవరితో నా హక్కుల గురించి మాట్లాడను? చెప్పు."


జైలు రాతలు

# జైలుగోడల నడుమ నుండి...

మనిషినైతే పట్టి నాలుగ్గోడల నడుమ నిర్బంధించగలరు కానీ మనసునూ, మేధనూ ఎవరైనా నిలువరించగలరా? జైలు గోడల మధ్య వున్న కలం నలుదెసలా తిరిగి వస్తుంది. దానికి రెక్కలుంటాయి. వాటితో అది భావప్రపంచంలోకి ఎగిరి వెళుతుంది. మావోయిస్టు పార్టీతో పాటు పనిలో పనిగా కాంగ్రెస్ ప్రభుత్వం విప్లవరచయితల సంఘం పైనా నిషేధం పెట్టింది. విరసానికి పెద్దదిక్కుగా ఉన్న వరవరరావుగారినీ నిర్బంధించింది. అది చట్టం ప్రకారం నిలువదని గుర్తించి నిషేధాన్ని వెనక్కి తీసుకుందనుకోండి, అది వేరే సంగతి. అయితే ఆగస్టు 2005—మార్చి 2006 నడుమ జైలు జీవితం గడిపిన వరవరరావు, ఎప్పటిలాగే తన రచనావ్యాసంగాన్ని కొనసాగించారు. కవిత్వం వ్రాశారు. విభిన్న అంశాలపై స్పందిస్తూ వ్యాసాలూ వ్రాశారు. ఆయా సందర్భాలలో వ్రాసినవాటిని ఒకో చోట చేరిస్తే అది 'జైలు రాతలు' సంకలనమయ్యింది. ఇందులో 17 వ్యాసాలున్నాయి.

విరసంపై నిషేధం సమంజసమా? ప్రజాస్వామికవాతావరణం ఏర్పడే పోరాటానికి విరసంపై నిషేధం తొలగింపు ఒక ప్రేరణ కావాలి, ఇందిరమ్మ రాజ్యం కోసమే...., చిట్టెం నర్సిరెడ్డికి శాసనసభ నివాళిలో సభ్యసమాజం పట్టించుకోవాల్సిన రెండు అపశ్రుతులు, తెలంగాణపై, గోదావరిపై, అడవిపై ముప్పేట దాడి—పోలవరం ప్రాజెక్టు, ముద్రగడ పద్మనాభం నిరసన దీక్ష—సాయుధ ముగింపు, పార్లమెంటు—పదకొండు ప్రశ్నలు, బౌద్ధం—సాయుధ ముగింపు, పార్లమెంటు పదకొండు ప్రశ్నలు, బౌద్ధం—దలైలామా, తెలుగును అధికార భాష చేయాలని ఉద్యమిద్దాం, జాన్‌పెర్కిన్స్—ఒక దళారీ పశ్చాత్తాపం: స్వీయస్పందన 'వెలుతురు' వంటి వ్యాసాలిందులో కనిపిస్తాయి. పదునైన శైలీ, విశ్లేషణాత్మకరచనాపద్ధతీ వరవరరావు సొంతం. కాబట్టి వాటిని గురించి చెప్పవలసిన పని లేదు. "ఇపుడెవరైనా బయటివాళ్లు ఈ తెలుగు నేల మీదికి వస్తే ఈ ఆంధ్రప్రదేశ్‌ను ఉత్తరప్రదేశ్ అనుకుంటారు. హైదరాబాద్ నగరంలోనే కాదు, రాజీవ్ (గాంధీ), ఇందిరా (గాంధీ), జవహర్‌లాల్ నెహ్రూ పేర్ల మీద ఫౌండేషన్లు, స్టేడియాలు—ఇంకేమిటేమిటో కనిపించటమే కాదు, గ్రామీణనిరుద్యోగులకు ఉపాధి, ఇందిరమ్మ—అనే ఇంగ్లీషు ఆరంభ అక్షరాల కలయిక నుంచే లభిస్తుంది .." (పుట—106) అంటూ జైలు రాతలలో వాతలు పెడతారు వి.వి. అట్లాగే "బౌద్ధమతాన్ని ఒక నిర్మాణంగా. పీఠంగా వికృతం చేసి దలైలామా అనే పీఠంపై కూర్చున్న పద్నాలుగవ దలైలామా, టిబెటన్లను పావులుగా మార్చుకొని, భారత ప్రభుత్వ అతిథిగా నెహ్రూ కాలం నుంచి కూడ అమెరికా సామ్రాజ్యవాదప్రయోజనాల కోసం చేస్తున్న ప్రచారమంతా కుహనా బౌద్ధం అవుతుంది తప్ప బౌద్ధం కాజాలదు" (పుట—84) అంటారు. ఇలా మరెన్నో విషయాల మీద ఆయన విస్పష్ట అభిప్రాయాలను ప్రకటిస్తారు. అయితే వరవరరావు రచనాశైలిలో ఒక ఇబ్బంది, ఇబ్బంది పెడుతుంది. అదేమిటంటే—పొడవైన వాక్యాల నిర్మాణం. అది ఇంగ్లీషుకు నప్పుతుంది కాని, తెలుగులో బాగుండదు. శీర్షికలలో కూడా ఆయన క్లుప్తతను పాటించరు! 'బ్రివిటీ' అనేది రచనకు ఒక సొబగు. పద్యం కన్నా గద్యం కష్టమైందంటారు. పద్యంలో ఏదో ఒక నడక వుంటుంది. గద్యం అట్లా కాదు, ఎవరికి వారు ప్రత్యేకపద్ధతిని అనుసరించవలసి వుంటుంది. వరవరరావు గారు ముందు ముందు వేసే పుస్తకాలలో అట్లాంటి క్లుప్తతను, వాక్యనిర్మాణంలో సంక్షిప్తతను పాటిస్తారని ఆశిద్దాం.

-వై.ఎస్.




**జైలు రాతలు**
**(ఆగస్టు 2005—మార్చి 2006)**
**రచన:**
**వరవరరావు (వ్యాససంకలనం),**
**వెల: రూ.50/—,**
**పుటలు: 176,**
**ప్రతులకు:**
**ములాఖత్ ముద్ర, 203,**
**లక్ష్మీఅపార్టుమెంట్స్,**
**నల్గొండ చౌరస్తా,**
**మలకపేట, హైదరాబాద్.**

---

"అయితే, ఇలా ఏమీ చేతకానట్లు వాళ్లనలా వదిలేసి విరాగినిలా బ్రతుకుతావా? ప్రియ సంగతేమిటి? ఆలోచించావా?"

కొన్ని క్షణాలు మౌనం మినహా మా మధ్య సంభాషణ ఏమీలేదు.

"అంతగా ఆలోచించదలచుకోలేదు అపూ. ప్రియ పెద్దదవుతోంది. క్రమంగా అర్థం చేస్కుంటుంది. ఇంతటితో జీవితం ఆగిపోయిందనో, అయిపోయిందనో అనుకోను మన యాటిట్యూడ్ మారాలి అపూ. జీవితానికి పెళ్లి పెద్ద ఫుల్ స్టాప్ అనీ, భర్త, ఇల్లే లోకమనే ఆలోచన మారాలి. స్త్రీ అయినా, పురుషుడైనా ఎవరి జీవితం వారిది. ఇద్దరూ కల్సి 'మనం' అనే ప్రపంచాన్ని నిర్మించుకోగల్గితే సరే, లేకపోతే నష్టమూ లేదు."

"అయితే, అవతల వ్యక్తికి ఏం హక్కుందని మీ జీవితాల్లోకి వచ్చి సంసారాన్ని అల్లకల్లోలం చేసేందుకు?"

"నిజమే, లేదు. సమాజం తీరుతెన్నులు, విలువలు మారిపోతున్నాయి. మారిపోతున్నంత మాత్రాన అవే సరైనవీ కావు. బలపరచనూ లేము. మంచిచెడుల విచక్షణ, ఆలోచించగల్గే ప్రతి వ్యక్తీ తెల్సుకోవాలి. అంతు లేని స్వార్థంతో మనది కానిదాని మీద వ్యామోహం పెంచుకోకుండా ఉండటం అన్నది ఎవరికి వారు గ్రహించుకోవలసిందే, అపూ."

కళ్లెత్తి చురుక్కున చూసింది అపర్ణ. నిన్నటి తన ఆర్గ్యుమెంటు ఎంత అవివేకంగా ఉందో ఆ క్షణానే తోచింది. అక్క! ఎంత ఉన్నతసంస్కారం! ఇటువంటి జీవనసహచరిని పోగొట్టుకుంటున్న బావ ఎంత దురదృష్టవంతుడు!

ఎంత చక్కగా చెప్పింది—జీవితం కేవలం జీవించడానికి అది కేవలం వ్యక్తిగతమేనంటుంది. సమస్యల్ని అందరూ ఇంత నిబ్బరంగా ఎదుర్కోగల్గితే ఎంత బావుంటుంది!

అపర్ణ ముఖాన్నే చూస్తున్న నాకు, దాని మనసు స్పష్టంగా అర్థమైంది.

**(అయిపోయింది)**